

# అంతః ప్రవాహం

## వేంపల్లి గంగాధర్





ప్రతిరోజూ వేకువ జామునే ఆమె గుమ్మంలో అప్పుడే నిద్రలేచిన అందంతో.. సగం నలిగిన చామంతి పువ్వులాగా మెరుస్తుంది. తనకు తోచిన గీతల్ని లతలు లతలుగా జతలు జతలుగా అల్లించి తెల్లటి రేఖల్ని ముగ్గులుగా సింగారిస్తుంది. ఆమెను అలాగే చూస్తుండిపోతాను.. నిర్ఘాంత పోయిన మేఘంలా. ఆమెను గురించి తెల్లవార్లూ నేను మేల్కొని పండించిన కవిత్వమంతా ఉదయాన్నే ఎర్రకాగితపు పూల గుత్తుల్లో ప్రత్యక్షమౌతుంది. సెలయేటి ఆవలి గట్టున ఏకాంతంగా అల్లుకున్న కవిత్వమంతా పున్నమి వెన్నెల్లో పూసిన మొగలి పూల పరిమళాల్లో గుబాళిస్తుంది.

కురిసి వెలిసిన ఆకాశాన్ని చూసినా.. తుఫాను తర్వాత సాగరాన్ని చూసినా.. హృదయం మీద చందమామ వాలినట్లుంటుంది.

అలాగే.. స్రవంతిని చూసినా.

స్రవంతి... అందమైన చామంతి. మైమరిపించే సొగసుల పూబంతి. ఆకాశం నవ్వినట్లు, సముద్రం పాడినట్లు, నీలిమేఘాల్ని కడలి నురగల్ని కలిపి సంతూర్ మీటినట్లు ఆమె నవ్వు ఏ దూర తీరాలకో విసిరేసేది.


రాత్రంతా వెన్నెల తనివితీరా దోసిళ్ళతో తాగి అల్లకల్లోలంగా అల్లుకున్న ఆమె అందమైన జాజిపూల జ్ఞాపకం కల చీకట్లోనే కరిగిపోయినా ఆ పరిమళం ఎంత దులిపినా పోదెందుకు? అయినా ఎదగడానికి వయసే పెరగ నక్కర్లేదు.. వేదన పెరిగినా చాలు కదా!

స్రవంతి మా ఎదురింటి అమ్మాయి. చూడ్డానికి ఎంత అందంగా వుంటుందో మాట్లాడితే అంత కఠినంగానూ వుంటుంది. అందుకే కాలనీలో అందరూ 'లేడీ విలన్' అని ముద్దుగా పిల్చుకుంటూ వుంటాం. అందమైన అమ్మాయి వుండే కాలనీలో అబ్బాయిగా వుండడం అంటే మరో నరకం యింకోటి లేదనిపిస్తోంది. నలుగురు ఫ్రెండ్స్ తోడైతే చాలు మా మాటల మధ్యలోకి స్రవంతి పేరు వచ్చేస్తుంది. ఆ తర్వాత నా పేరు.. యింకేముంది ఏదీ చేతగాని వాడికిందకి నన్ను చేర్చేయడం జరుగుతోంది. త్వరగా ఆ అమ్మాయికి వాళ్ళింట్లో వాళ్ళు పెళ్ళి చేసేస్తే నాకు మనశ్శాంతి అయినా మిగుల్తుందని అనిపిస్తోంది. నాకు ఇప్పుడిప్పుడే పెళ్ళి అయ్యే పరిస్థితులు కూడా కన్పించడం లేదు. ఇంట్లో 'కీర్తన' చెల్లెలు వుందికదా!

ఇలా ఆలోచనల్లో వుండగానే మిత్రుడు కార్తీక్ వచ్చాడు. తను హైద్రాబాదు వెళ్తున్నట్లు చెప్పి కొంత డబ్బు ఏదైనా వుంటే సర్దమని అడిగాడు. తప్పుతుందా? నా దగ్గర ఖర్చుల కోసం వుంచుకున్నదంతా ఊడ్చి వాడి చేతుల్లో పోశాను. వాడి ముఖం వెలిగిపోయింది.

''తిరిగి ఇచ్చేది వుందా లేదా?'' అని అడిగాను వాడ్ని అనుమానంగా.

''చూద్దాం మామ! నా దగ్గరుంటే నీదగ్గరున్నట్లు కాదా.. నీదగ్గరుంటే నా దగ్గరున్నట్లు కాదా...'' అన్నాడు కళ్ళు ఎగరేస్తూ.



ఇద్దరు వ్యక్తులు బార్‌లో కలుసుకున్నారు.
''మీదేవూరు?'' పలకరించుకున్నారు.
''కృష్ణాజిల్లా'' చెప్పాడు ఒకాయన.
''మాదీ కృష్ణా జిల్లానే, మన జిల్లాకోసం వెయ్ ఒక పెగ్గు''
గ్లాస్ ఖాళీ అయింది.
''కృష్ణాజిల్లాలో ఎక్కడ?''
''పామర్రు దగ్గర?''
''అరే మనది కూడా అక్కడే. వెయ్ మన పామర్రుకోసం ఒక పెగ్గు''
ఇంకో పెగ్గు ముగిసింది.
''పామర్రు దగ్గర ఎక్కడ?''
వీళ్ళ సంభాషణ వింటున్న వెయిటర్
''వీళ్ళింతే, కారణం లేకుండా ఎప్పుడూ తాగరు'' అని గొణుక్కున్నాడు.

అయినా వీళ్ళకు తీసుకోవడం తప్పితే యివ్వడం ఎప్పుడు కుదిరి చచ్చింది గనుక...

వాడు వెళ్తూ వెళ్తూ ఒకసారి ఎదురింటి కేసి చూసి మళ్ళీ నావైపు చూశాడు.

యిక వెళ్తే మంచిదన్నట్లు వాడికేసి చూశాను.

''వుందా లేడీ విలన్'' అన్నాడు చిన్నగా.

''ఏం వుంటే వెళ్ళి దాన్నికూడా అప్పు అడుగుతావా?'' అన్నాను వెటకారంగా.

''నీకంటే ఎట్లా చేతకాదు. కనీసం మమ్మల్ని అయినా ట్రై చేస్కోనివ్వు'' అన్నాడు జవాబుగా.

''దాంతో సంసారం నువ్వు చేయలేవు. అంతకంటే సన్యాసిగానైనా వుండడం నయంగానీ బయలుదేరు అన్నాను'' వాడి భుజాన్ని తట్టి సముదాయిస్తూ.

ఇంతలో గేటు తీసుకుని బయటకొచ్చింది స్రవంతి. కళ్ళు జిగేల్‌మని మెరిశాయి ఇద్దరికీ. మరి.. ఆ చూపు సామాన్యమైనదా?

వాడు బయటికైతే కదిలాడే కానీ మళ్ళీ ఆగిపోయాడు.

'ఏంటన్నట్లు' చూశాను వాడివైపు.

''ధైర్యం చాలడం లేదు బయటికెళ్ళడానికి కూడా'' అన్నాడు వాడు బేసురుగా.

''ఏదో ట్రై చేస్కుంటానన్నావ్...'' వాడ్ని ఇంకొంచెం రెచ్చగొడుతూ అన్నాను.

''ఇది వర్కవుట్ అయ్యే కేసు కాదులే. ఆ చూపులు చూశావు కదా... భూకంపం పుట్టించేటట్లు'' అన్నాడు వాడు మళ్ళీ ఇంట్లోకి వస్తూ.

నాకు నవ్వు ఆగలేదు.

* * *

స్రవంతి బయటకు బయలుదేరినప్పుడు వెనుకనే నాకు వెంటనే బయలుదేరాలని వుంటుంది. కానీ అమ్మానాన్న చూస్తారేమోనని భయం. అది వాళ్ళ అమ్మా నాన్న కావచు. . మావాళ్ళు కావచ్చు. అయినా తను నడుచుకుంటూ వీధిమలుపు తిరిగేంతవరకు దొంగతనంగానైనా కిటికీలోంచి చూస్తాను.

అదో ఆనందం. అయినా ఆడపిల్లల్లో ఏదో మహత్తు దాగినట్లే కన్పిస్తుంది. లేకుంటే ఆ యమునా నది ఒడ్డున తాజ్‌మహల్ ఎలా లేస్తుంది.. ఈ భాగ్యనగరం ఎలా పుడుతుంది.. దేవుడా.. ఈ అందమైన అమ్మాయిల బారినుండి, వారి పదునైన చూపుల్నుంచి రక్షించు తండ్రీ.. అని వేడుకోవాలనిపిస్తుంది. కానీ ఏం చేయగలం? హృదయాన్ని చీకటి తెరల మధ్య కప్పుకుని ఒంటరిగా శూన్యాన్ని అనుభవించడం ఎలా చేతనవుతుంది... మనం మనుషులం కదా.

నాలో రగులుకుంటున్న హృదయస్పందనల్ని అందుకే ఇలా కాగితాల్లో అక్షరాలుగా నింపుకుంటూ వుంటాను. కొందరు ఈ రాతల్ని కవిత్వమంటారు. ఇంకొందరు కపిత్వం అంటారు. ఈ వయసులో కోతిరాతలు లేకపోతే అది జీవితం కిందికి జమకాని కాలంగా మిగిలిపోతుందేమోననే భయం కూడా. అయినా మనం వచ్చింది వాటి నుంచేగా. అప్పుడప్పుడూ వాటిలాగే ప్రవర్తించడంలో వింతేం వుంది. అందుకే అక్షరాలకు పదును పెడుతున్నాను. అక్షరాలను అస్త్రాలుగా మారుస్తున్నాను. ఓ ప్రేమలేఖ తయారు చేస్తున్నాను. అవును ఈ లేఖ స్రవంతికి ఇవ్వాలి... ఇవ్వాలి...

ఈ ప్రేమలేఖ... ఏముంది... ఇందులో...

''ప్రియమైన నీకు
ప్రేమతో నేను...
నువ్వంటే భయం
నీ చూపులంటే భయం
నిన్ను దూరం నుంచి చూడటమంటే ఇష్టం.

వర్షం పడుతున్నప్పుడు నువ్వు పట్టు పావడాను కొంచెం పైకి కట్టుకుని నీళ్ళను దాటుకుంటూ వచ్చే దృశ్యమంటే ఇష్టం...

నువ్వు నవ్వుతూ నవ్వుతూ నీ ముంగురుల్ని సవరించుకునే నీ సృజనంటే ఇష్టం..

రంగు పూయని సహజమైన నీ పెదవులంటే ఇష్టం.

నీ సిగలో ఒక వారగా వొరిగి నీ చెవుల్లో గుసగుసలాడే ఎర్రగులాబి అంటే ఇష్టం..

నీలో సమస్తం ఇష్టం.. నాపై ఎందుకు అయిష్టం?''

ఇప్పుడు ఈ లేఖను స్రవంతికి అందజేయడమే కష్టం. లేఖ రాయడం ఎలాగోలా పూర్తయ్యిందేగానీ అసలు సమస్య మాత్రం మిగిలిపోయింది. ఈ లేఖ నా డైరీలోనే మిగిలిపోయింది పోస్టు చేయని ఉత్తరంలా. ప్రతిరోజూ ఉదయం వాకిటి ముంగిట కళ్ళా జల్లిన పరిమళంతో.. రంగు రంగులతో ముస్తాబు చేసిన రంగ వల్లికలా గుమ్మడి పువ్వుతో అలంకరించిన గొబ్బిలా.. అందంగా..

చిన్నప్పుడు నోటు పుస్తకంలో అభ్రకం మధ్యన దాచుకున్న నెమలి కన్నులా- అపూర్వంగా ఆ ప్రేమలేఖ వొదిగిపోయింది.

* * *

వేకువ జామున ప్రకృతి తోటంతా పూలరథం మీద విహరించినట్లుంది. విప్పారిన విడి పువ్వులన్నీ ఏకకంఠంతో హర్షిస్తాయి. ఆకాశాన్ని అందుకునే వేళల కోసం కను పాపల్లో పరిమళాల్ని నింపుకుని నిరీక్షించే క్షణం పాడే స్వరాల్లో కొత్త రాగాన్ని ఆహ్వానిస్తాయి. పువ్వులన్నీ ఉషోదయంలో వసంతాన్ని చూస్తాయి.. నాలాగే..

మేడపైన స్రవంతి.. చెవుల్లోకి వాక్‌మెన్ పెట్టుకుని కళ్ళు మూసుకుని తన్మయంగా పాటలు వింటోంది. తనకి అన్నమయ్య సంకీర్తనలంటే ఇష్టమని చెల్లెలు కూడా ఓసారి అంది కూడా. కిటికీలోంచి తనని చూస్తుంటే ఎంతసేపైనా అలాగే చూస్తుండి పోవాలనిపిస్తుంది.

కానీ నా సమస్యలు కూడా నాకుంటున్నాయి. నన్ను ఇంట్లోవాళ్ళెవరూ గమనించకుండా జాగ్రత్త తీసుకోవాలి. ముఖ్యంగా చెల్లి కీర్తన కళ్ళల్లో పడకూడదు. పొరపాటున దానికి తెలిస్తే యింకేమైనా వుందా? పూలు, పండ్ల లెక్కన అమ్మానాన్నల దగ్గర నన్ను నిలబెట్టి అమ్మేయకుండా వుంటుందా!

మా తోటలో పూసిన పూలన్నీ తెంచి బుట్టకు వేసుకుని స్రవంతి వాళ్ళింటికి వెళ్ళింది కీర్తన. ప్రతి శనివారం అక్కడే దండలు అల్లుతారు. ఆ తర్వాత వాటిని ఆలయానికి తీసుకెళ్తారు. ఆలయంలో స్రవంతి హారతి తీసుకునేటప్పుడు చాలా అందంగా కన్పిస్తుంది కర్పూరం వెలుగులో. ఆ దృశ్యం ప్రతిరోజూ ఒక్కసారైనా నేను గుర్తుచేసుకుంటూనే వున్నాను. ఫ్రెండ్లీగా తనతో మాట్లాడాలని వుంటుంది. కానీ ఎందుకో అనుకుంటానే గానీ ధైర్యంగా మాట్లాడలేకపోతున్నాను. బహుశా దీనికి ఆ సుధీర్‌కు జరిగిన అనుభవమే కారణం కావచ్చు.

సుధీర్... మా కాలనీలోనే వుంటాడు. ఏం చేశాడో తెలుసా... స్రవంతి అందానికి నాలాగే బానిసయ్యాడు. తను లేకుంటే బతుకు లేదన్నాడు. ఆమెంటే తనకు పంచప్రాణాలన్నాడు. అక్కడితోనైనా ఊరుకున్నాడా... ఊహు... రక్తంతో ప్రేమలేఖ రాశాడు. రాసుకుంటే రాసుకున్నాడు... నాలాగా రెండోమనిషికి కూడా తెలీకుండా ఏ డైరీలోనో, ఇనప్పెట్టెలోనో దాచుకున్నాడా... ఊహు. ఆరోజు..

అదే ఫిబ్రవరి పధ్నాలుగో తేదీన శనివారం నాడు.. ఆలయానికి వచ్చిన స్రవంతికి.. ప్రేమికుల దినం పురస్కరించుకుని ఈ లేఖ ఇస్తున్నట్టు చెప్పి మరీ ఇచ్చాడా... ఏం జరిగింది?

కనీసం ఆ లేఖను చూడనైనా చూడకుండానే ముక్కలు ముక్కలుగా చింపి వాడి ముఖానికే విసిరికొట్టి ఎన్నెన్ని తిట్లు.. పవిత్రమైన ఆలయ ప్రాంగణంలోనే దండకంలా చదవలేదూ...

వాడు అక్కడ్నుంచి పారిపోయాడు కాబట్టి సరిపోయింది. లేదంటే 'లేడీ విలన్' యింకేం చేసేదో..

అందుకే నేను ఈ సేఫ్ రూట్ ఎన్నుకున్నాను. ఏముంది... దూరం నుంచి తనని చూస్తూ ఎంజాయ్ చేయడం. మొదట్లో స్రవంతిని నేను పెద్దగా పట్టించుకోలేదు. ప్రేమించాలనే ధ్యాస కూడా వుండేదికాదు. నేనూ.. నా చదువు.. నా కవిత్వం.. అంతే. కానీ నన్ను ఎక్కడో, ఎవరో దెబ్బకొట్టారు. అప్పట్నుంచే ఈ అలజడి మొదలైంది. మిత్రుల సూటిపోటి మాటలతో నేను స్రవంతి ప్రేమికుల జాబితాలోకి వచ్చి పడాల్సి వచ్చింది. అప్పటికే మా కాలనీలో ఎంతోమంది ఆమెకోసం పడిగాపులు కాస్తున్నట్లు తెల్సింది. తీరా నేను ఎంటర్ అయిన తర్వాత నాకిచ్చిన నెంబర్ ట్వంటీ సిక్స్.

స్రవంతితో ట్వంటీ సిక్స్ నెంబర్‌తో నేను ప్రయాణం మొదలుపెట్టాను. దీనివల్ల నా కవిత్వంకు మంచి వస్తువు దొరికినట్లు అయింది. కవిత్వం పదునైన పదజాలంతో ఆవిష్కారమయ్యేది. నా చుట్టూ నదిలా ఆమె అల్లుకుపోయే స్మృతులతో నా కవిత్వం ప్రవాహంలా సాగిపోయేది. నా అంతఃప్రవాహం నిండా ఆమె దృశ్యాలు దృశ్యాలుగా లిఖించబడేది. అనుభూతిని పూయించే హృదయమ్మై.. సంధ్యవేళ ఆలయ హారతిలా.. ఆమె ఆలోచనతో నేను ఏడవ రుతువును చూసేవాడ్ని.

ఈ ప్రేమ మత్తు కమ్ముకున్నాక లోకమంతా ప్రేమమయంగానే కన్పిస్తోంది. సాయం సమయాల్లో ఎక్కడ చూసినా జంటలు జంటలుగా కనపడి బుర్రపాడు చేసేవాళ్ళు. లైబ్రరీల్లోనూ, రెస్టారెంట్స్‌లోనూ, సినిమా హాల్లలోనూ, పార్కుల్లోనూ, గుళ్ళలోనూ ఎక్కడ చూసినా లవ్వేజ్ కల్గించే కలవరం..

స్రవంతి మీద నా ప్రేమకు మరింత గట్టిగా పునాదులు వేశాయి. ఫస్ట్ మీటింగ్‌లోనే 'హలో ఐ లవ్ యూ' అని చెప్పేస్తే, 'సారీ ఐ హేట్ యూ' అని గోడకు కొట్టిన బంతిలా జవాబు వచ్చేస్తుందేమోనని భయపడిన నాలాంటి వాళ్ళంతా కవితలు, కథలు, గ్రీటింగ్స్, పాటలు.. ఇలా రాసుకుంటూ వున్నారని తెలిసి లోపలే తెగ సంబరపడిపోయాను. ఇలాగైనా సాహిత్యం పుడుతున్నందుకు సంతోషించాలి కదా.

స్రవంతి ఎప్పుడైనా నన్ను చూసే పరిస్థితి వస్తే తనవైపు నేను చూడనట్లు భారీ ఎత్తున నటించేవాడ్ని. నిన్ను కవ్వించాలంటే నిన్ను పట్టించుకోనట్లు నటిస్తే చాలని ఎక్కడో చదివిన గుర్తు. అందుకే ఈ ప్రయోగం చేసేవాడ్ని.

ఇది బెడిసికొట్టి అసలు ఆ అమ్మాయి నావైపు చూడడమే మానేసింది.

దసరా సెలవలకు స్రవంతి వాళ్ళు సొంతూరు అనంతపురానికి వెళ్ళిపోయాడు.

వాళ్ళింటికి తాళం వేశారు.

తనని చూడకుండా వుండడం కష్టంగా వుంటోంది. జ్ఞాపకాలు.

నేనూ, స్రవంతి ఇద్దరం ఒకే బస్సులో వస్తున్నాం. తనకి సీటు దొరికింది.

నేను నిలబడే వున్నాను.

తన పక్కన మరో మనిషి కూర్చోడానికి చోటు వుంది.

నేనుగా కూర్చుంటే తనేమంటుందో ననే భయం. తనే పిలిస్తే వెళ్ళి కూర్చోవాలనే ఉబలాటం. అలాగే కడ్డీ పట్టుకుని నిరీక్షిస్తున్నాను. తను నావైపు చూసీ చూడనట్లు.. నేను తనవైపు చూసీ చూడనట్లు...

నెక్స్ట్ స్టాపింగ్ రానే వచ్చింది. ఓ ముసలమ్మ ఎక్కనూ ఎక్కింది. కూర్చోనూ కూర్చుంది.

ఏం చేస్తాం.. మనకు అదృష్టం లేకపోతే..

అయితే చివరగా తను బస్సు దిగుతున్నప్పుడు సన్నగా నవ్వింది... అంతే!

ఈ ట్వంటీ సిక్స్‌గాడ్ని ప్రమోషన్ లిస్ట్‌లోకి చేర్చినట్లే కదా.

నా ఆనందానికి హద్దులు లేవు.

ప్రేమించుకునే వాళ్ళ భాషంతా వేరుగా వుంటుంది. వాళ్ళు మాటలతో తక్కువగానూ, చూపులతో ఎక్కువగానూ మాట్లాడుకుంటారు. నిజమేగానీ, మా మధ్య తాండవిస్తున్న ఈ మౌన సంభాషణ ఫలిస్తుందా...!

చిరునవ్వుతో స్వర్గపు గుసగుసలు విన్పించాయి. వెయ్యి జన్మల తపస్సు ఫలించినట్లుగా వుంది.

ఒక్కోసారి స్రవంతిని చూసినప్పుడు అంతు బట్టకుండా వుండే దుర్భేధ్యమైన కట్టడంలా కన్పిస్తుంది. ఇంకోసారి మనసున మనసై హృదయమంతా నిండిన వెన్నెల జలపాతంలా అగుపిస్తుంది. ప్రేమ ఎందుకు... ఎలా.. ఎప్పుడు.. ఎవరి మీద పుడుతుంది? ఈ ప్రపంచం మొత్తం మీద జవాబు దొరకని ప్రశ్న ఇది ఒక్కటేననిపిస్తోంది.

తను ఊర్నుంచి రాగానే నా ప్రేమ విషయం చెప్పాలి. డైరీలోని ప్రేమలేఖ అందజేయాలి. తనకిష్టమైన ఎర్రగులాబీ తెచ్చివ్వాలి. గెలవాలి.. ప్రేమలోనూ గెలవాలి... ఇప్పుడు ఒకే లక్ష్యం.. స్రవంతి. వర్షాకాలపు రాత్రిలా ఆలోచనలు సాగిపోతున్నాయి. ఇంత చిన్న మనసులో యింత మహాప్రళయమా.. ప్రణయమా.. మనసు చుట్టూ తెరలు తెరలుగా వలలు పరచి దిగులు మేఘం కమ్ముకుంటోంది. స్రవంతి రాకకోసం తనువంతా ఎదురు చూస్తోంది తపనతో. గుండెల్లో సెలయేటి కెరటాల హోరు నిద్రపోవడం లేదు. కనులు మూసినా, కనులు తెరిచినా స్రవంతి కలలే. తనువచ్చే క్షణం కోసం నిరీక్షణ.. భరించలేని నిశ్శబ్ద నిరీక్షణ.. ఒంటరిగా! తెల్లారితే తెలవారు జామున కురిసే వెన్నెలలా తను వస్తుందికదా.. మౌనం నుంచి మౌనానికి సాగే మా ప్రయాణం మరో అడుగు ముందుకేస్తుంది. ఈ రాత్రి తెల్లవారితే చాలు...

* * *

ఊరినుంచి స్రవంతి వాళ్ళ అమ్మా, నాన్న

**పరలోకంలో**

ఇద్దరు వ్యక్తులు కలుసుకున్నారు.
"ఎలా పోయావు?" – ఒకాయన అడిగాడు.
"చలికి చచ్చిపోయాను, మరి నువ్వు ....?"
"భార్యను అనుమానించి ఆత్మహత్య చేసుకున్నాను."
"ఏం జరిగిందో చెప్పు?"
"నేను ఇంట్లోకి వెళ్లేసరికి పడగదిలో పరపురుషుడున్నట్టు అనుమానమొచ్చింది. నా భార్యను అడిగితే ఎవరూ లేరని నెత్తీనోరూ మొత్తుకుంది. అనుమానం తీరక ఇల్లంతా వెతికాను. ఎవరూ కనిపించలేదు. అన్యాయంగా ఆమెను అనుమానించాననే బాధతో పిస్టల్‌తో కాల్చుకుని చచ్చిపోయాను"
"ఫ్రిజ్ తాళం తీసి చూసుంటే ఇద్దరం బతికేవాళ్లం కదా–"
వాపోయాడు అవతలాయన.



ఆవె ం



ఒకాయన బార్‌కి కుక్కను తీసుకొచ్చాడు. అక్కడున్న మేనేజర్ అడ్డుకున్నాడు. కుక్కకు కూడా మందుకొట్టే అలవాటుందని పెద్దమనిషి వాదించేసరికి కుక్కను లోపలికి పోనిచ్చారు.
ఆ పెద్దమనిషి తాను తాగి, కుక్కకు తాగించాడు.
బిల్ వచ్చిన తరువాత మేనేజర్‌ని పిలిచి కల్తీమందు పోశారని గొడవ పెట్టుకున్నాడు.
''కల్తీమందని అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలరండీ –' గట్టిగా అడిగాడు మేనేజర్.
రెండు పెగ్గులు తాగిన ప్రతిసారీ, నా కుక్కకు కిక్కెక్కి బార్ మేనేజర్‌ని కరిచేది. ఇప్పుడు ఆరు తాగినా నీ వైపు కూడా చూడట్లేదు మరి.''

వచ్చారు. కానీ స్రవంతే రాలేదు.

కారణం తెలుసుకోవాలనే కుతూహలం నాలో పెరిగిపోతోంది. నాకేకాదు మా వీధిలోని మిగతా అబ్బాయిలందరికీ కూడా. స్రవంతికి పెళ్లై పోయి వుంటుందని కొందరు అనుకోవడం మొదలు పెట్టారు. అదే నిజమైతే నా అంత చేతకానివాడు మరొకడు వుండడుకదా. యింతకాలం నుంచి నాలో దాగిన ప్రేమను స్రవంతికి చెప్పకుండా తప్పు చేశానే మోననిపిస్తోంది. అయినా బయట పెట్టడానికి అవకాశం ఎప్పుడొచ్చింది కనుక.

స్రవంతి ఎందుకు రాలేదు...? ఎందుకు...? ఇప్పుడు ఈ దిగులే పట్టుకుంది.

మధ్యాహ్నమప్పుడు స్రవంతి వాళ్ళ అమ్మ మా యింటికొచ్చింది. ఏడుస్తోంది. మా అమ్మకు అర్థం కావడం లేదు.

కీర్తన కూడా అక్కడికే చేరింది.

''ఏం జరిగింది ఆంటీ?..'' అని కుదుపుతోంది.

''ఏం చెప్పేది.. వారం రోజుల క్రితం... నా కూతురు.. నా బంగారుతల్లి.. నన్నొదిలి వెళ్ళి పోయింది. పోయిందమ్మా..పోయింది. దూరంగా.. మనల్ని విడిచి.. మనకింక లేకుండా..'' భోరున ఏడుస్తోంది ఆంటీ.

''ఏం జరిగింది.. ఏం జరిగింది'' అమ్మ ఒకవైపు, కీర్తన మరోవైపు చేరి ఆంటీని ఓదార్చుతూ ఆత్రంగా అడుగుతున్నారు.

''ఏం చెప్పేది... స్రవంతి.. టౌన్లో స్కూటీలో వాక్‌మెన్ పెట్టుకుని వెళ్తూ ఇసుక లారీని గుద్దింది. అక్కడికక్కడే రక్తపు మడుగులో నా బంగారు తల్లీ...'' ఆంటీ ఏడుపు.

వరండాలో పడుకుని వింటున్న నా గుండె ఆగినంత పనైంది.

కాళ్ళూ చేతులు ఆడడం లేదు.

నోట్లోంచి మాట కూడా రావడం లేదు.

స్రవంతి.. నా స్రవంతి.. నేను ప్రేమించే స్రవంతి.. యిక లేదా... యిక రాదా... నను విడిచి తను మాత్రం వెళ్ళిపోయిందా.. దేవుడా ఏమిటి తండ్రీ ఈ దారుణం...

అమ్మా.. చెల్లికూడా ఏడుస్తున్నారు. చుట్టుపక్క వుండే వాళ్ళందరూ ఒక్కొక్కరుగా మా ఇంటికి వస్తున్నారు. ఈ సంఘటన తెలుసుకున్న ప్రతి ఒక్కరి కళ్ళలోనూ కన్నీళ్ళు.

చెప్పిరానిది మృత్యువొక్కటేనా నేస్తం.. దాని ముందు అందరం అల్పులమై, మహోన్నత మానవులం మరుగుజ్జులమై ఎన్ని ముసుగులు వేసుకున్నా.. ఎన్ని రంగులు పులుముకున్నా.. ఆహ్వాన పత్రాలేవీ లేకుండా.. నల్లని మేఘంలా నిర్నిద్ర నిశ్శబ్దంతో గడ్డకట్టిన సముద్రమైన సమస్త అంతాన్ని మోసే అంతిమ నేస్తంగా.. నూరేళ్ళ జీవితానికి పెద్ద సమాధిగా.. చావనే రెండక్షరాల చిన్న పదమేనా... ఇప్పుడు నా ప్రేమ... నేను... నేను... స్రవంతి...నేను...

* * *

ఒకే చూపులో తడిసిన రెండు కన్నీటి బిందువుల్లా.. రెప్పల లోతుల్లో బంధీనై ఎటూ సాగలేక.. దేనితోనూ వేగలేక ఇప్పటికిలా...! మనసు గుచ్ఛం నిండా పూల గాయాలను మోస్తూ రాలిపోయేరేకుల్లోనూ, వాడిపోయే సంధ్యల్లోనూ దేనికోసమో తెలియక.. తెలిసిందేదీ తెలపక.. తెల్లవారని రాత్రిలాగా.. రాలిపోయే చుక్కలాగా ఇప్పటికిలా! గుండె గూటి పడవల్లో ఏ దిక్కుకో కొట్టుకుపోతున్నప్పుడు ఏ కాంతి చుక్కా అవసరం లేదు.. సాగిపోయే సుదూరాలకు ఏకాంత వాసి గానే వుండని.

చివరిగా నా డైరీలో

ఒకే వాక్యం రాసుకున్నాను...

'ఎలా దాటాలి ఈ ఎడారిని?' అని.

ఇప్పుడు ఏడ్వడానికి నాదగ్గర కన్నీళ్ళు కూడా లేవు.

తడి అక్షరాల జ్ఞాపకాలు తప్ప.

ప్రతిరోజూ ఉదయం ఆమె అప్పుడే నిద్రలేచిన అందంతో సగం నలిగిన పువ్వులాగా మెరుస్తుం దేమోనని ఆశ... ఆమెను అలాగే నిర్ఘాంతపోయిన మేఘంలా చూస్తుండిపోవాలని ఆకాంక్ష...

